నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
మంగళవారం 14 మే 2024 www.navatelangana.com


## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న హరీశ్ రావు

**నవతెలంగాణ-సిద్దిపేట**



సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్‌లో 114 పోలింగ్ బూత్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా ప్రజలు పోలింగ్‌లో పాల్గొంటున్నారని, గతంలో కంటే ఎక్కువ పట్టణాలలో పోలింగ్ పెరుగుతుందన్నారు. ప్రశ్నించే గొంతుక ఉండాలని ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం బలపడాలంటే అందురు ఓటింగ్ లో పాల్గొనాలని, గత పార్లమెంటు ఎన్నికలలో కంటే పోలింగ్ శాతం పెరుగుతుందన్నారు.

## తెల్లాపూర్‌లో ఓటు వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి

**నవతెలంగాణ-రామచంద్రాపురం:**



తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు కు ఎంతో ప్రధాన్యత ఉందని అన్నారు.భారత రాజ్యాంగం ద్వారా మనకు గొప్ప అవకాశం లభించింది కావున ఓటు వేయడం మనందరి బాధ్యతగా భావించి తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేందుకు, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బారులు తీరిన ఓటర్లు

# ప్రశాంతంగా పోలింగ్

- మెదక్‌లో 73.63 శాతం...
- జహీరాబాద్‌లో 71.33 శాతం పోలింగ్ నమోదు
- ప్రారంభంలో మొరాయించిన ఈవీఎంలు
- పొద్దున్నే బారులు తీరి ఓటేసిన జనం
- ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు
- 6 తర్వాత పోలింగ్ కేంద్రంలో ఉన్న వాళ్లకు అవకాశం
- మెదక్ ఈవీఎంలు బీవీఆర్ఐటీకి...జహీరాబాద్ ఈవీఎంలు గీతం యూనివర్సిటీకి తరలింపు
- స్ట్రాంగ్ రూముల్లో అభ్యర్థుల భవితవ్యం
- భారీ బందో బస్తు, మూడంచెల రక్షణ వలయం



**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. పోలింగ్ ప్రారంభంలో చాలా చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. చెదురుమదురు ఘటనలు తప్ప పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. మెదక్, జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో పలువురు వీఐపీలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ్మా, మాజీ మంత్రి హరీశ్‌రావు, పార్లమెంట్ అభ్యర్థులు, కలెక్టర్లు ఓటు వేశారు. రాష్ట్రంలోనే అత్యధికంగా పోలింగ్ శాతం భువనగిరిలో కాగా మెదక్‌లో రెండో స్థానంలో నిలిచింది. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో 73.63 శాతం ఓటింగ్ నమోదైంది. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోనూ 71.33 శాతం పోలింగ్ నమోదైంది. 5.30 గంటలకు వచ్చిన పోలింగ్ శాతాన్నే ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. ఆ తర్వాత పోలైన ఓట్లను కలుపుకుని మొత్తం పోలింగ్ శాతాన్ని లెక్కించేసరికి రాత్రి అయ్యింది.

### మెదక్‌లో 73.63 శాతం పోలింగ్

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధికంగా పోలింగ్ నమోదైంది. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో 73.63 శాతం పోలింగ్ నమోదవ్వడంతో రాష్ట్రంలో అత్యధిక పోలింగ్ శాతం నమోదైంది. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ భారీగా పోలింగ్ నమోదైంది. అత్యధికంగా దుబ్బాక నియోజకవర్గంలో 81.15 శాతం పోలింగ్ కాగా అతి తక్కువగా పటాన్‌చెరు నియోజకవర్గంలో 58.94 శాతమే పోలింగ్ నమోదైంది. నియోజకవర్గాల వారిగా పరిశీలిస్తే... మెదక్ నియోజకవర్గంలో 76.82 శాతం, నర్సాపూర్‌లో 81.15 శాతం, సంగారెడ్డిలో 68.48 శాతం, పటాన్‌చెరులో 58.94 శాతం, సిద్దిపేటలో 69.25 శాతం, గజ్వేల్‌లో 76.41 శాతం, దుబ్బాక నియోజకవర్గంలో 78.69 శాతం పోలింగ్ నమోదైంది.

### జహీరాబాద్‌లో 71.33 శాతం పోలింగ్

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోనూ భారీ పోలింగ్ నమోదైంది. రాష్ట్రంలో అత్యధికంగా పోలింగ్ శాతం నమోదైన మూడునాలుగు నియోజకవర్గాల్లో జహీరాబాద్ మూడో స్థానంలో ఉంది. కామారెడ్డి మినహాయిస్తే మిగతా ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ 70 శాతానికి మించి పోలింగ్ నమోదైంది. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పరిశీలిస్తే... జహీరాబాద్ నియజకవర్గంలో 70.54 శాతం, అందోల్‌లో 73.69 శాతం, నారాయణఖేడ్‌లో 70.83 శాతం, జుక్కల్‌లో 72.91 శాతం, బాన్సువాడలో 73.99 శాతం, ఎల్లారెడ్డిలో 74.74 శాతం, కామారెడ్డి నియోజకవర్గంలో 67.79 శాతం పోలింగ్ నమోదైంది.

### పలు చోట్ల ఈవీఎంల మొరాయింపు

సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. మెదక్ పార్లమెంట్ నియోకజవర్గంలో 2124 పోలింగ్ కేంద్రాల్లో ఒకే సారి పోలింగ్ షురూ అయ్యింది. కొన్ని చోట్ల ఈవీఎంలు పనిచేయలేదు. సాంకేతిక లోపాల వల్ల మొరాయించాయి. దీంతో వెంటనే ప్రత్యామ్నాయ ఈవీఎంలను ఏర్పాటు చేయడంతో పోలింగ్ సవ్యంగా సాగింది. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 1973 పోలింగ్ కేంద్రాలుండగా కొన్ని చోట్ల మాత్రమే ఈవీఎంలు మొరాయించారు. మునిపల్లి మండలంలోని తాటిపల్లిలో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ కాస్త ఆలస్యంగా ప్రారంభమైంది.

| నియోజకవర్గం | పోలింగ్ శాతం |
|---|---|
| మెదక్ పార్లమెంట్ | 73.63 |
| జహీరాబాద్ పార్లమెంట్ | 71.33 |

### ప్రశాంతంగా పోలింగ్



మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఎండలు విపరీతంగా కొడుతుండడంతో ఓటర్లు పొద్దునే ఓటేశారు. 7 గంటలకు ముందే వందలాది పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. మహిళలు, వృద్ధులు, యువకులు పెద్ద ఎత్తున ఓట్లేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు పోల్‌స్లిప్స్ అందజేశారు. నీటి వసతి కల్పించారు. కొన్ని చోట్ల చిన్నపాటి కొడవలు జరిగాయి. చేర్యాలలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు గొడవపడ్డారు. పోలింగ్ బూతుల వద్ద ప్రచారం చేసే విషయంలో గొడవ జరిగింది. నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య గొడవ జరిగింది. బీజేపీ కార్యకర్త సంతోష్, సాయేందర్ ఇద్దరూ పార్టీ మారడం పట్ల కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం తెలిపారు. దీంతో అక్కడ కాంగ్రెస్, బీజేపీ వాళ్ల మధ్య వాగ్వాదం, కొట్లాట చోటు చేసుకుంది. నగేష్ షెట్కర్ ఆవేశంతో సంతోష్‌పై దాడి చేశారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ సరళిని గమనించారు. పోలీస్ అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు. ఎక్కుడా గొడవలు జరగకుండా చూశారు.

### ఓటేసిన పలువురు ప్రముఖులు

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మాజీ సీఎం కేసీఆర్ సొంత గ్రామమైన మడకసిరలో ఓటు వేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటలో ఓటేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జోగిపేటలో ఓటే వేశారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి తెల్లాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు చిట్కూల్ గ్రామంలో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు దుబ్బాక మండలంలోని బొప్పాపూర్‌లో ఓటేశారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ నారాయణఖేడ్‌లో బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్ సిర్పూర్‌లో ఓటు వేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ అమీన్‌పూర్‌లో ఓటు వేశారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌లు సైతం సాధారణ ప్రజల మాదిరి క్యూలైన్‌లో నిలబడి ఓటే వేశారు. సంగారెడ్డి మాజీ కలెక్టర్ శరత్ సతీమణితో కలిసి సంగారెడ్డిలో ఓటు వేశారు.

### స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలు భద్రం

పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే ఈవీఎంలకు సీజ్ వేసి వాటిని భద్రపరిచారు. మెదక్ నియోజకవర్గంలోని 2124 పోలింగ్ కేంద్రాలు, జహీరాబాద్ నియోజకవర్గంలోని 1973 పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను పోలీస్ బలగాల సమక్షంలో స్ట్రాంగ్ రూములకు తరలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల నుంచి ముందే ఖరారు చేసిన రూట్ మ్యాప్ ప్రకారం ప్రత్యేక వాహనాల్లో ఈవీఎంలను తరలించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఈవీఎంలను నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు తరలించారు. జూన్ 4న బీవీఆర్ఐటీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. అదే విధంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఈవీఎంలను పటాన్‌చెరు మండలంలో ఉన్న గీతం యూనివర్సిటీకి తరలించారు. 4న ఓట్ల లెక్కింపు అక్కడే నిర్వహిస్తారు.



| నియోజకవర్గం | పోలింగ్ శాతం (6 గంటలకు) |
|---|---|
| మెదక్ | 79.61 |
| నర్సాపూర్ | 83.73 |
| పటాన్‌చెరు | 61.00 |
| సంగారెడ్డి | 68.48 |
| సిద్దిపేట | 73.15 |
| గజ్వేల్ | 79.07 |
| దుబ్బాక | 80.22 |

| నియోజకవర్గం | పోలింగ్ శాతం(6 గంటలకు) |
|---|---|
| జహీరాబాద్ | 70.54 |
| అందోల్ | 73.69 |
| నారాయణఖేడ్ | 70.83 |
| జుక్కల్ | 72.91 |
| ఎల్లారెడ్డి | 74.74 |
| బాన్సువాడ | 73.99 |
| కామారెడ్డి | 67.79 |

## ఓటు వినియోగించుకోవడంలో గంప ఆదర్శం

**ప్రతి ఎన్నికలకు లండన్ నుంచి వచ్చి ఓటేస్తున్న గంప వేణుగోపాల్**

**నవ తెలంగాణ - సిద్దిపేట**



రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఆదర్శంగా నిలుస్తున్నారు లండన్ (గంప) వేణుగోపాల్. సిద్దిపేట 10వ వార్డుకు చెందిన గంప వేణుగోపాల్ 2002 లో లండన్ వెళ్లి స్థిరపడ్డారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా, కేంద్ర, రాష్ట్ర, మున్సిపాలిటీ ఎన్నికలు జరిగితే ఓటు హక్కును వినియోగించుకోవడంలో ముందుంటున్నారు. 2004, 2009, 2014, 2018, 2019 ప్రతి సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఎన్నారైలకు ఆన్‌లైన్ ,ప్రాక్సీ ఓటు హక్కు కోసం ఎదురు చూడలేదు. కష్టపడి సంపాదించిన తన కష్టార్జితంతో కొంత దేశం కోసం వినియోగించాలని సిద్దిపేటకు వస్తున్నట్లు ఆయన 'నవ తెలంగాణ'తో తెలిపారు. 2004, 2009, 2014, 2018, 2019 ప్రతి ఎన్నికల్లో 15 నుంచి 35 రోజుల వరకు ప్రతి ఎన్నికల్లో ఇండియా వచ్చి సిద్ధాంత పరంగా తాను నమ్మే కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేసి, పార్టీ కి కొంత ఆసరా ఉండి, ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఘర్షణ

**ఎమ్మెల్యే పల్లా గో బ్యాక్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి గో బ్యాక్ అంటూ ఇరు వర్గాల నినాదాలు**



**నవతెలంగాణ-చేర్యాల**

చేర్యాల పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం జరిగిన ఓటింగ్‌లో ఏ పోలింగ్ బూత్ వద్ద చూసిన అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు కూర్చోవడంతో సిపిఎం, బీఆర్ ఎస్ నాయకులు అభ్యంతరం తెలపడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి బాలుర పాఠశాలలో ఉన్న పోలింగ్ బూత్‌ను పరిశీలించడానికి వెళ్ళినప్పుడు తనతోపాటు అనుచరులు లోపలికి చొచ్చుకు వెళ్లే ప్రయత్నం చేయడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభ్యంతరం తెలపడంతో ఇరు పార్టీల నాయకులు బాహాబాహీకి దిగారు.

**పల్లా గో బ్యాక్, ప్రతాప్ రెడ్డి గో బ్యాక్ ఇరువర్గాల నినాదాలు**

కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేర్యాల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే పల్లా గో బ్యాక్ అంటూ కాంగ్రెస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి గో బ్యాక్ అంటూ ఎమ్మెల్యే పల్లా వర్గీయులు నినాదాలు చేశారు. ఈ వివాదంలో చేర్యాల మాజీ ఎంపీటీసీ బందెల మహిపాల్ రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం పోలీసు సిబ్బంది కల్పించుకుని ఇరు వర్గాలను సముదాయించి పోలింగ్ కేంద్ర నుండి బయటికి పంపించారు.

## లాఠీచార్జ్ చేయించిన ఆర్డీఒపై చర్యతీసుకోవాలి

**నిబంధనల ప్రకారం టిఎడిఎ చెల్లించాలన్నందుకు పోలీసుల బలప్రయోగం**
**తీవ్రంగా ఖండించిన టిఎస్ యుటిఎఫ్**
**బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలి**
**టిఎస్ యుటిఎఫ్ డిమాండ్**



**నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్**

ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్‌డీఓపై చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ డిమాండ్ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఆర్డీఒ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఒ, ఎపిఒలకు రోజుకు రూ 600, ఒపిఒలకు రూ 400 రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెం. 61 ని ఈ నెల 11 న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజకవర్గం పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో పిఒ, ఎపిఒలకు రూ 3150 లు చెల్లించగా, నారాయణఖేడ్‌లో 2400 మాత్రమే ఇచ్చారు. ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఒ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు. నిబంధనలను పాటించకుండా, ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీఒ, పోలీసులపై చర్య తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ డిమాండ్ చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు బాధ్యతాయుతమైంది

**చిట్కుల్‌లో ఓటు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు దంపతులు**
**తల్లిదండ్రుల స్మారక విగ్రహాల వద్ద ఆశీర్వాదం తీసుకున్న ఎంపీ అభ్యర్థి నీలం**

**నవ తెలంగాణ-పటాన్‌చెరు**



ప్రజాస్వామ్యంలో ఓటు బాధ్యతాయుతమైన వజ్రాయుధమని మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసే ముందు తల్లిదండ్రులు నిర్మల్, రాధా స్మారక విగ్రహాల వద్ద పూలమాలలతో నివాళులర్పించి, ఆశీర్వాదం తీసుకున్నారు. తన స్వగ్రామం పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చిట్కుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో నీలం మధు, ఆయన సతీమణి కవితతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నీలం మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు బాధ్యతాయుతమైందని, అలాంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఓటును వేయాలన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్‌కు ఓటర్లు భారీ ఎత్తున విచ్చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎన్నికల అధికారులు కూడా ఓటర్లకు అన్ని రకాల ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనను ప్రజలు తప్పకుండా ఆశీర్వదిస్తారని నీలం మధు ధీమా వ్యక్తం చేశారు.

## దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోంది

**రాష్ట్రంలో కాంగ్రెస్ 12 నుంచి 14 సీట్లు పక్క**
**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**నవతెలంగాణ-జోగిపేట**

10 ఏళ్ల తర్వాత దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. సోమవారం జోగిపేట పట్టణంలో కూతురు త్రిషతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో మారుతున్న రాజకీయ పరిణామాలు, ప్రజల్లో వస్తున్న మార్పు, చైతన్యం దానికి సంకేతం కేంద్రంలో మార్పు రాబోతుందని ఆయన అన్నారు. ఈ మార్పుతోనే ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలువబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 12 నుంచి 14 సీట్లు కైవసం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. జహీరాబాద్ పార్లమెంటు స్థానం కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో త్రిముఖ పోటీ అనేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, డాకూరి శంకర్, కోరబోయిన నాగరాజు, దుర్గేష్, చందర్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డీజీ. వెంకటేశం, పట్లోళ్ల ప్రవీణ్, చిట్యాల మధు, గుర్రం కృష్ణ, ఉలువల సతీష్, రాజశేఖర్, సత్యం, అనిల్ రాజ్, శ్రీశైలం, రఘు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు

**గాజులపల్లి మోరాయించిన ఈవీఎంలు**

**నవ తెలంగాణ-దౌల్తాబాద్**



దౌల్తాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో 30 పోలింగ్ కేంద్రాలు ఉండగా మండల వ్యాప్తంగా ఓటర్స్ 24193, పోలింగ్ అయిన ఓటర్ సంఖ్య 20,362 మండల పర్సంటేజీ 84.53 రాగా ఉదయం 7 గంటలకు ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణ అధికారులు ప్రారంభించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు క్యూ పద్ధతిలో వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల పరిధిలోని గాజులపల్లి 147 వ పోలింగ్ కేంద్రంలో సుమారు 50 నిమిషాల పాటు ఈవీఎం యంత్రం మొరాయించడం జరిగింది. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట కమిషనర్ డాక్టర్ అనురాధ 144 సెక్షన్‌ను అమల్లో ఉంచడం ద్వారా ఎలాంటి అల్లర్లకు తావు ఇవ్వకుండా పోలీస్ శాఖ బృందావనం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్న ఈవీఎం పెట్టెదను పోలీస్ బందోబస్తు మధ్య తరలించడం జరిగింది. మండుటెండ తీవ్రంగా ఉన్నప్పటికీ కూడా మండలంలోని ఆయా గ్రామాల వృద్ధులు వికలాంగులు వీల్ చైర్ సహకారంతో వారి అమూల్యమైన ఓట్లను వినియోగించుకున్నారు. తర్వాత కొంతమంది హెూటల్స్ సెల్ఫీ చిత్రమాలిక ద్వారా ఓటు వేసిన ఆనందాన్ని ఇతరులతో పంచుకోవడం జరిగింది.

## మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్

**నవతెలంగాణ-మర్కుక్**

మండలంలోని 16 గ్రామ పంచాయతీలకుగాను, 23 పోలింగ్ కేంద్రాలలో సోమవారం ప్రశాంతంగా ఓటింగ్ కొనసాగింది. మండల వ్యాప్తంగా 80 శాతం పోలింగ్ జరిగింది. ఉదయం నుంచే ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఓటర్లు క్యూలైన్లలో బారులు తీరారు. ఎండలు, వర్షం కారణంగా.. త్వరగా ఓటు వేయాలనే ఉద్దేశంతో పట్టణాలలో ఉన్న ఓటర్లు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోటింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ అధికారులు అన్ని రకాల సదుపాయాలు కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, అద్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మర్కుక్ మండల కేంద్రమైన మర్కుక్ పోలింగ్ కేంద్రం వద్ద ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు. మండల ప్రజాప్రతినిధులు వారి,వారి గ్రామాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు మండలంలో ప్రాశాంతంగా పోలింగ్ జరిగింది.




## ఓటర్లను విసిగించిన వాయిస్ మెసేజ్‌లు

**నవతెలంగాణ-గజ్వేల్**

ఓ పక్క ఓటింగ్ వేస్తున్న మరో పక్క ఆయా పార్టీల నాయకుల వాయిస్ మెసేజ్ ఓటర్లను విసుగు చెందించింది. గజ్వేల్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డికి మద్దతుగా వాయిస్ మెసేజ్ ఓటర్లను ఇబ్బందికి గురిచేసింది. మాజీ మంత్రి హరీష్ రావు, ఎఫ్డిసి మాజీ చైర్మన్ ఒంటె రూ ప్రతాపరెడ్డి, అభ్యర్థి వెంకటరామిరెడ్డి వాయిస్ మెసేజ్ లు సాయంత్రం ఏడు గంటల వరకు కూడా రావడంతో ఓటర్లు విసుగు చెందారు. ఓటింగ్ ముగిసిన తర్వాత కూడా వాయిస్ మెసేజ్ లు వస్తున్నాయని ఓటర్స్ పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల మెసేజ్లతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.

## మర్వెల్లిలో ఇరు వర్గాల ఘర్షణ



**నవతెలంగాణ-వట్ పల్లి**

మండలంలో మర్వెల్లి గ్రామంలో తప్ప ఆయా గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది, ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది, మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ఓటు వేసేందుకు ప్రజలు కొందరు మధ్యాహ్న సమయంలో ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఎక్కువ మంది మధ్యాహ్నం మూడు గంటల తర్వాత 6 గంటల వరకు ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ బూత్ల వద్దకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, పోలింగ్ శాతం 75.80 వరకు అయినట్లు సెక్టర్ అధికారులు ధ్రువీకరించారు. వలస ఓటర్లు తమ సొంత గ్రామాలకు ఓటు వేసేందుకు పట్టణాల నుంచి రాకపోవడంతో పోలింగ్ శాతం తగ్గినట్లు తెలిపారు, మర్వెల్లి గ్రామంలో మాత్రం కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్య చిన్నపాటి ఘర్షణ జరగడంతో ఎంపీటీసీ సంఘంపై కాంగ్రెస్ నాయకులు చేయి చేసుకోవడంతో ఇరువార్గాల మధ్య తోపులాటలు చోటు చేసుకోవడంతో పోలీసులకు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నార., ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**నవతెలంగాణ-వట్‌పల్లి**

మండల పరిధిలోని తన స్వగ్రామమైన పోతుల బొగుడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 29వ పోలింగ్ బూత్‌లో కుటుంబ సమేతంగా సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, అనంతరం మండల కేంద్రమైన వట్ పల్లిలో పోలింగ్ బూత్ వద్దకు చేరుకొని ఓటింగు సరాలని పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు, ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు రాహుల్ కిరణ్, శ్రీకాంత్, శ్రీహరి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, శివాజీ రావు, తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్పీ



**నవతెలంగాణ-సంగారెడ్డి**

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ కేంద్రం 106/39 నందు జిల్లా ఎస్పీ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఓటు అనేది హక్కుగా మాత్రమే కాకుండా, బాధ్యతగా భావించి, నిజమైన ప్రజాస్వామ్యం కోసం మీ విలువైన ఓటును వినియోగించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జయరాజ్



**నవతెలంగాణ-సదాశివపేట**

సదాశివపేట పట్టణంలో సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే



**నవతెలంగాణ-సదాశివపేట**

సదాశివపేట పట్టణంలో రవీంద్ర మోడల్ హైస్కూల్లో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేచింతా ప్రభాకర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు ఓటు హక్కు అని తెలియజేస్తూ, అర్హులైన ప్రతి ఒక్క ఓటరు ఓటు వేయాలని తెలిపారు.

## ఓటర్లకు కృతజ్ఞతలు

- కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ ఉజువల్ రెడ్డి



**నవతెలంగాణ-జహీరాబాద్**

ఎండలు ఎంత తీవ్రమైనప్పటికీ జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు చేసిన కృషి ఎంతో అభినందనీయ మని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల రెడ్డి అన్నారు. సోమవారం తన స్వగ్రామమైన చిరాక్ పల్లి నందు ఫిలిం డెవలప్మెంట్ సంస్థ చైర్మన్ గిరిధర్ రెడ్డి త కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు వేసేందుకు తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞత లు తెలియజేశారు. ఓటు విలువ ఎంతో ముఖ్యమైనదని, దాని విలువను తెలుసుకున్న ప్రతి ఒక్కరు తమ ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఓటు వేసిన కౌన్సిలర్ చిట్టిబాబు దంపతులు



**నవతెలంగాణ-జోగిపేట**

జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని జోగిపేట మున్సిపాలిటీలో సోమవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బాధితుడిని పరామర్శించిన కాటా



**నవతెలంగాణ-గుమ్మడిదల**

రోడ్డు పమ్రమాదంలో గాయపడిన గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల మాజీ అధ్యక్షుడు మద్ది వీరారెడ్డిని పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సోమవారం పరామర్శించారు. వీరారెడ్డి ఇంటికి వెళ్లి ప్రమాదం ఎలా జరిగిందని కాటా శ్రీనివాస్ గౌడ్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మద్ది ప్రతాప్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్ జయశంకర్ గౌడ్, దర్గా వీరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పీటీసీ



**నవతెలంగాణ-మునిపల్లి**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం నాడు జరిగిన ఎన్నికల్లో తన సొంత గ్రామమైన మునిపల్లి మండల ఖమ్మంపల్లిలో జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లింగాపూర్‌లో ఎంపీపీ, కాన్గల్‌లో వైస్ ఎంపీపీ



**నవతెలంగాణ-తొగుట**

తొగుట మండలం లింగాపూర్ స్వగ్రామంలో ఎంపీపీ గాంధీరి లతా నరేందర్ రెడ్డిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియో గం చేసుకోవాలని ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి కోరారు. కాగా మండలంలోని కాన్గల్ గ్రామంలో వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఆయన సతీమణి ఓటు హక్కు వినియోగించుకున్నార్ను ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి



**నవతెలంగాణ-చేర్యాల**

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సోమవారం నిర్వహించిన ఎన్నికలలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆయన సతీమణి ఉమా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న రఘునందన్ రావు



**నవతెలంగాణ-దుబ్బాక**

బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు తన స్వగ్రామమైన అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్ గ్రామంలో సోమవారం తన ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న వివిధ పార్టీల ప్రముఖులు





**నవతెలంగాణ-జహీరాబాద్**

వివిధ పార్టీలకు చెందిన రాష్ట్రస్థాయిలో పదవులు నిర్వహించిన నాయకులు జహీరాబాద్ నియోజకవర్గంలోని తమ తమ గ్రామాలలో కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం వారి గ్రామాలతో పాటు పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లి ఓటు వినియోగించుకునేందుకు ప్రజలను చైతన్య పరుస్తూ ఓటు వేసిన చూపుడు వేలును చూపించి చైతన్యపరిచేందుకు కృషి చేశారు. టీఎస్ ఐడీసీ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ జహీరాబాద్ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో గల పోలింగ్ బూత్ నందు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకోగా, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పస్తాపూర్‌లోని తన గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. డీసీఎంఎస్ చైర్మన్ ఎన్ శివకుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఝరాసంగం మండలంలోని ఈదులపల్లి గ్రామంలో తమ ఓటు హక్కులు వినియోగించుకున్నారు. జహీరాబాద్ శాసనసభ్యులు కే మాణిక్యరావు కుటుంబ సభ్యులతో కలసి జన సంఘం మండలంలోని పోలింగ్ బూత్ నందు తమ ఓటు హక్కును వినియోగించుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని ప్రజలను చైతన్యపరిచారు. జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి తన సొంత గ్రామమైన చిరాగ్ పల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫిలిం డెవలప్మెంట్ సంస్థ చైర్మన్ జహీరాబాద్ ఎంపీపీ గిరిధర్ రెడ్డి తన స్వగ్రామం చిరాగ్ పల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఖీజార్ యా పై తమ ఓటు హక్కును స్వగ్రామమైన శాఖాపూర్ నందు వినియోగించుకున్నారు. సీపీఎం పార్టీ డివిజన్ కన్వీనర్ బి రామచందర్ తమ ఓటు హక్కును హౌసింగ్ బోర్డులోని పోలింగ్ బూత్ నందు వినియోగించుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ఎంపిటిసి సభ్యులు డీసెట్టి పాటిల్ న్యాల్కల్ మండలంలోని గుంజేటి గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాడిగి గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ తన కుటుంబ సభ్యులతో అలగుంట గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వినియోగించుకున్న అనంతరం నాయకులు ప్రతి పోలింగ్ బూత్ వద్దకు వెళ్లి ఓటర్లను చైతన్యపరచడంతోపాటు గ్రామంలో ఉన్న టీ హోటల్లో వద్ద, గ్రామ కంటాల వద్ద కూర్చున్న యువకులకు ఓటు వినియోగించుకునేందుకు విజ్ఞప్తి చేశారు.

# ఫలించని అధికారుల ప్రయత్నాలు

- మందకొడిగా సాగిన ఎన్నికల ప్రక్రియ
- స్పందించని ఓటర్లు





**నవతెలంగాణ-జహీరాబాద్**

100% ఓటింగ్ పర్సంటేజ్‌ను పెంచేందుకు జిల్లా యంత్రాంగం చేసిన కృషి విఫలమైందనే తెలపాలి మరి. అధికారులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు ఎంత ప్రచారం నిర్వహించినప్పటికీ ఓటర్లను పోలింగ్ బూత్ వద్దకు రప్పించేందుకు ఒక రకంగా విఫలమయ్యారని విశ్లేషకులు తెలుపుచున్నారు . ఎండల తీవ్రత ప్రభావం ఉన్నందున ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభించిన ఎన్నికల అధికారులు సాయంత్రం 6 గంటల వరకు అవకాశం ఇచ్చారు. ఓటర్లకు ఏ విధమైన ఇబ్బందులు కలగకూడదని లక్ష్యంతో పోలింగ్ బూత్ల వద్ద షామియానాలతో పాటు కనీస సౌకర్యాలు అయిన మందులు నీటి సౌకర్యంతో పాటు వృద్ధుల కోసం వీల్ చైర్లు లాంటి సౌకర్యాలను కల్పించినప్పటికీ ఓటర్లలో చైతన్యం రాలేకపోయింది. జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గం లో మొత్తం ఓటర్లు 2 75 562 ఉన్నారు. వీరిలో పురుషులు 137694, మహిళలు 137896 ఉన్నారు. వీరందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గంలో 313 పోలింగ్ బూతులను అధికారులు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకు 11.84% నమోదయింది. 11 గంటల వరకు 31.83% నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంటకు 47.42% నమోదయింది. మూడు గంటల వరకు 61.05% నమోదు అయ్యింది. పోలింగ్ సరలి చూస్తుంటే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుకు రావడంలేదని అధికారులు తలలు బాదుకున్నారు. ఓటు హక్కు వినియోగం గురించి ఎన్నో రకాలుగా ప్రయత్నాలు ప్రచారాలు చేసినప్పటికీ ఓటర్‌లో చైతన్యం ఎందుకు రావడం లేదని చైతన్యం తీసుకువచ్చేందుకు మరే కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఓటరు హాజరు శాతం పెంచేందుకు అధికారులు అభ్యర్థుల కుటుంబ సభ్యులు సైతం వివిధ రకాల్లో ప్రచారాలు నిర్వహించారు. కానీ ఎందుకు పోలింగ్ బూత్ వద్దకు ఓటర్లు రాలేకపోయారనేది ప్రశ్నార్థకంగా మారింది.

### మూడు రోజుల సెలవులే కారణమా...?

ఎన్నికల కంటే ముందు రెండవ శనివారం, ఆదివారం రావడంతో పాటు సోమవారం వేతనంతో కూడిన సెలవులు ప్రభుత్వం ప్రకటించడంతో ఉద్యోగస్తులు ప్రజలు తీర్థయాత్రలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. ఎన్నికల తేదీలను ప్రకటించే ముందు ఎలక్షన్ కమిషన్ ఈ విషయాన్ని గ్రహిస్తే బాగుంటుందని పలువురు పరిశీలకులు తెలుపుతున్నారు.

# జిన్నారంలో ప్రశాంతంగా పోలింగ్







**నవతెలంగాణ-జిన్నారం**

పార్లమెంట్ సాధారణ ఎన్నికల్లో భాగంగా సోమవారం నాడు జరిగిన ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిన్నారం మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిన్నారం మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 60 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సాయంత్రం వరకు కొనసాగింది. సాయంత్రం వరకు దాదాపు 60 శాతంకు పైగా పోలింగ్ నమోదయింది. సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్ జిన్నారం ఎంపీపీ దమ్మగొని రవీందర్ గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, జిన్నారం బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, జిన్నారం మండలం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాదారం రాజు, జిన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేష్, బిజెపి అధ్యక్షులు జగన్ రెడ్డి, నేతలు ప్రతాప్ రెడ్డి రాజిరెడ్డి నర్సింగరావు, మాజీ సర్పంచులు పులిగిల్ల ప్రకాష్ చారి, సరితా సురేందర్ గౌడ్, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్ , జనార్దన్, ఖదీర్, రమా మల్లేష్, రేఖా కృష్ణ, ఆంజనేయులు, వెంకటయ్య, చెట్ల సత్యనారాయణ, ప్రమీల, ప్రశాంతి, శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీలు జానా బాయి, కోరబోయిన లావణ్య నరేష్, ఆకుల భార్గవ్, స్వాతి ప్రభాకర్ రెడ్డి, బత్తుల సంతోష్ మహేష్, వెంకటేష్ గౌడ్ లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం మీద జిన్నారం మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ ముగిసిన తర్వాత వివిధ రాజకీయ పక్షాల నేతలు పోలింగ్ సరలని అంచనా వేసుకోవడం కనిపించింది.

### ఓటింగ్ సరళిని పరిశీలించిన అధికారులు

పోలింగ్ డే సందర్భంగా జిన్నారం మండలంలోని వివిధ పోలింగ్ స్టేషన్లో ఓటింగ్ సరళిని అధికారులు పరిశీలించారు. జిన్నారం మండల తహశీల్దార్ బిక్షపతి వివిధ పోలింగ్ స్టేషన్ల ను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ అధికార యంత్రాంగం బందోబస్తు నిర్వహించారు.

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీ అభ్యర్థి నీలం మధు

జిన్నారం మండల లో పోలింగ్ కేంద్రాలను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీల మధు పరిశీలించారు. అలాగే జిన్నారం ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్ మండలంలో పోలింగ్ సరళి పై వాకబు చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ శాసనమండలి చైర్మన్ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు



**నవతెలంగాణ - రామచంద్రాపురం:**

రామచంద్రపురంలోని ఐ.టి.ఐ కాలేజీ పోలింగ్ కేంద్రంలో సోమవారం శాసనమండలి మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, భారతీ నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి రామచంద్రాపురం పట్టణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లలిత సోమిరెడ్డి తెల్లాపూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి బండ్లగూడ ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.. బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి రామచంద్రాపురం పట్టణంలోని భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ నివాసంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ ,మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, నాయకులు జైపాల్ , విష్ణువర్ధన్ రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మేలే మాణిక్ రావు



**నవతెలంగాణ-ఝరాసంగం**

జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలో సోమవారం 49 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. ప్రజలు ఉదయం 7 గంటల నుంచి ఓటు వేయడానికి క్యూ లైన్‌లో నిలుచున్నారు. కొన్ని గ్రామాలలో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 62వ పోలింగ్ కేంద్రంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎల్గోయి గ్రామంలో మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఈదులపల్లి గ్రామంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఝరాసంగంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత- హనుమంతరావు పాటిల్ కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఝరాసంగం సఖి పోలింగ్ కేంద్రం, చిల్కేపల్లిలో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఓటర్లను ఆకట్టుకున్నాయి. 49 పోలింగ్ కేంద్రాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వెబ్ కాస్టింగ్ ద్వారా అధికారులు ఎన్నికల పర్యావేక్షణ చేపట్టారు. కొల్లూర్, చిలేమామిడి, జునేగావ్ గ్రామాలలో ఇరు వర్గాల మధ్య స్వల్ప తోపులాట జరిగినట్లు ఆ పార్టీ వర్గీయుల విశ్వసనీయ సమాచారం. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 65 మంది సిబ్బందితో పటిష్టం బందోబస్తు నిర్వహించినట్లు ఎస్ ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు.

# అందోలులో ప్రశాంతంగా పోలింగ్

- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు



**నవతెలంగాణ-జోగిపేట**

జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని అందోల్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్‌ను అధికారులు ప్రారంభించారు. ఆయా ప్రధాన పార్టీల ఏజెంట్లకు మాక్ పోలింగ్ నిర్వహించారు. జోగిపేట పట్టణంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆయన కూతురు త్రిష ఓట్లు వేశారు. మంత్రి సతీమణి పద్మిని మాత్రం ఓటు వేసేందుకు హాజరు కాలేరు. మాజీ మంత్రి బాబు మోహన్ కూడా ఓటు హక్కు వినియోగించుకోలేకపోయారు. అతని కుమారుడు ఉదయ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల పరిధిలోని డాకూర్ గ్రామంలో సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పోతుల బోగోడ గ్రామంలో తన కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందోల్ నియోజకవర్గంలో ఓట్ల సంఖ్య 2,50,887 ఉంది. 1472 మంది సిబ్బంది పోలింగ్‌లో పాల్గొన్నారు. 313 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 57 సమస్యాత్మక గ్రామాలను అధికారులు గుర్తించి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 గంటల వరకు 73.72 శాతం ఓటింగ్ జరిగినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ ఎన్నికల అధికారి పాండు ఎన్నికల సరళని పరిశీలించారు.

# ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్

- పలు బూత్‌ల వద్ద సహాయకుల వేచి చూసిన వృద్ధులు
- కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన 96 సంవత్సరాల వృద్ధుడు



**నవతెలంగాణ-జహీరాబాద్**

జహీరాబాద్ నియోజకవర్గంలో చెదురు మదుర సంఘటన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ బూత్ల వద్ద ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఆటోలలో వచ్చిన వృద్ధులు పోలింగ్ బూత్‌ల వద్ద సిబ్బంది వారిని ఓటు వేసేందుకు తీసుకెళ్లేందుకు సహకరించకపోవడంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పట్టణంలోని ఆర్య నగర్, గడి, కసాబ్ మహిళ, శాంతినగర్ బూత్లలో ఓటు వేసిన అనంతరం వృద్ధులు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు వీల్ చైర్‌లను ఏర్పాటు చేసినప్పటికీ వీల్‌చైర్ల వద్ద సరైన మోతాదులో సిబ్బంది లేకపోవడంతో వృద్ధులు ఇబ్బందులకు గురయ్యారు. గోవిందపూర్ గ్రామంలో 96 సంవత్సరాలు నిండిన షేక్ మొహమ్మద్ తన కుమారుడు మనవళ్లతో కలసి ఓటు హక్కును వినియోగించుకొని ప్రజలను చైతన్యపరిచారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలసి మండలంలోని మార్గి గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.


# పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముక పోటీ



**నవతెలంగాణ-గుమ్మడిదల**

మండలంలో పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, మూడు పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా కొనసాగాయి. పంచాయతీల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాల వారీగా ఎన్నికల పోలింగ్ సరళి ఇలా ఉన్నాయి . అన్నారం 68.5 శాతం, దోమడుగు 69.8, బొంతపల్లి 69.6, వీరన్న గూడెం 81, గుమ్మడిదల 78, మంబాపూర్ 83, నల్లవల్లి 90, కొత్తపల్లి 84, అనంతారం 86, కానుకుంట 85, వీర రెడ్డి పల్లి 86, శాతం పోలైనట్లు తెలిపారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ మంత్రి



**నవతెలంగాణ-న్యా ల్ కల్:** పార్లమెంట్ ఎన్నికల్లో మెటల్ కుంట గ్రామంలో జరిగిన ఎన్నికల పోలింగ్ బూత్‌లో ఓటింగ్ పోలింగ్ ఎలా జరుగుతుందో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి డా. చంద్రశేఖర్ పరిశీలించారు. కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి పరిశీలించారు. మెటల్ కుంటలో ఇప్పటివరకు ఎంత శాతం పోలింగ్ జరిగిందని నాయకులతో కలిసి తెలుసుకున్నారు. ప్రశాంత వాతావ రణంలో కొనసాగాయి. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మెటల్‌కుంట తిరుపతిరెడ్డి, పిట్టర్, కార్యకర్తలు తదితరులున్నారు.

## లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతం

- జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి



నవతెలంగాణ-వెల్దుర్తి

లోకసభ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన చర్యలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి అన్నారు. సోమవారం వెల్దుర్తి మాసాయిపేట్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పోలింగ్ నిర్వహణ ప్రశాంతంగా జరగడానికి జిల్లావ్యాప్తంగా 1600 మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. వీరి వెంట తూప్రాన్ డిఎస్పి వెల్దుర్తి ఎస్ఐ సిబ్బంది ఉన్నారు.

## స్వగ్రామంలో ఓటు వేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్నారు. సోమవారం మండల పరిధిలోని కూచన్ పల్లి గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదేళ్లకొక్కసారి వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆలోచించి ఓటు వేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీపీ శేరి నారాయణరెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న అర్చరీ క్రీడాకారిణి



నవతెలంగాణ-మెదక్

పార్లమెంట్ ఎన్నికల్లో అల్ ఇండియా యూనివర్సిటీ, నేషనల్ అర్చరీ క్రీడాకారిణి అనన్య ఇరుగు తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్ పోలింగ్ డే సందర్భంగా సోమవారం మెదక్ పట్టణంలోని పెద్ద బజార్ 160 పోలింగ్ కేంద్రంలో రిటైర్డ్ ఫీజికల్ డైరెక్టర్ పిడి ఆనందం మనుమరాలు అల్ ఇండియా యూనివర్సిటీ, నేషనల్ అర్చరీ క్రీడాకారిణి అనన్య ఇరుగు తొలిసారి ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మొదటిసారిగా ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ ప్రజలకు ఉత్తమ పరిపాలన అందించే నాయకులకు ఓటు వేయాలన్నారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యంను కాపాడాలని సూచించారు.

## పోలింగ్ కేంద్రం వద్ద మూర్చతో పడిన వ్యక్తి



నవతెలంగాణ - చేగుంట

మండలంలోని చిన్నశివనూర్ గ్రామ పోలింగ్ బూత్ వద్ద ఇదే గ్రామానికి చెందిన మల స్వామి అనే వ్యక్తి ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చి క్యూలో నిలబడ్డారు. కొద్దిసేపు కాగానే ఒక్కసారిగా సొమ్ము సిల్లీ పడిపోయాడు. వెంటనే పక్కనున్న వారు అతనికి చేతిలో తాళంచేతి పెట్టి కొద్దీ సేపు విశ్రాంతి తీసుకోగా తరువాత కోలుకున్నాడు. స్థానిక వైద్య సిబ్బంది అతని పరిస్తితి గురించి అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకుపోయారు.

## ఓటింగ్‌లో ఉత్సాహం చూపిన యువకులు



నవతెలంగాణ- నిజాంపేట

మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలోని నిజాంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు ఓటింగ్‌లో ఉత్సాహం చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, జీడి బూమా గౌడ్, మహేష్, బండారు ఎల్లయ్య, రుచిత్, ఎమ్మార్పీ శ్రీనివాస్, భాను, రాజయ్య, భూమయ్య , అశోక్, ఇమ్మానియేల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోలింగ్

- మోరాయించిన ఈవీఎంలు




నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలోని 102 పోలింగ్ బూత్ లోని ఈవీఎంలు దాదాపు 30 నిమిషాలు మోరాయించాయి. ఓటర్లకు కొంత ఇబ్బందిగా ఏర్పడిందని చెప్పొచ్చు. అనంతరం ఈవీఎంలను సరి చేయడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు యథావిధిగా పోలింగ్ కొనసాగింది

## నిజాంపేట మండలంలో 80.5 శాతం ఓటింగ్

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండలంలోని 14 గ్రామ పంచాయతీలను కలిపి మొత్తం 80.5 శాతం ఓటింగ్ అయినట్లు అధికారులు తెలిపారు. ఏదిఏమైనాప్పటికీ ఓటింగ్ శాతం పెరిగినందుకు మండలంలోని రాజకీయ పార్టీల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## చేగుంటలో 80.80 శాతం పోలింగ్



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో మెదక్ పార్లమెంటు ఎన్నికలు 144 సెక్షన్ అమల్లో ఎన్నికలు సజావుగా సాగాయి. కొన్ని చోట్ల చిన్నచిన్న ఒడిదురుకులు ఎదురైన అప్పటికి ఎన్నికలు ప్రశాంతంగానే ముగిసాయి. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని మొత్తం ఓటర్లు 25, 236 అందులో పురుషులు 12,418, స్త్రీలు 12818 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు మొత్తం పోలింగ్ పర్సంటేజీ 80.80 శాతం నమోదయింది.

## మృతుల కుటుంబాన్ని ఆదుకుంటాం

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీ పల్లిలో పిడుగుపాటుతో మృతి చెందిన తాత మనవడు కుటుంబాలను ప్రభుత్వపరంగా అన్ని విధాలు ఆదుకుంటామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం పేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్‌లో విలేకరులతో పిడుగుపాటుతో మృతి చెందిన కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు.

## ప్రశాంతంగా పార్లమెంటు ఎన్నికలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలంలో 4వ విడత పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఉదయం నుంచి ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్టంగా బందోబస్తు నిర్వహిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఇబ్బందులు కలవకుండా నీటి సదుపాయంతో పాటు హెల్త్ కిట్లను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు రావడంతో ఓటర్లతో పోలింగ్ కేంద్రాలు రద్దీగా మారాయి. వృద్ధులు ఓటింగ్ వేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. నడవలేని స్థితిలో ఉన్న అభివృద్ధిలను వీల్ చైర్ల ద్వారా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తీసుకొచ్చి ఓటు వినియోగించుకునేలా సహకరిస్తున్నారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆయన ఓటును అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో ఓటును కుటుంబ సమేతంగా చేసుకున్నారు. అందే గ్రామంలో జెడ్పిటిసి లక్ష్మి లింగం చెప్యాలా గ్రామంలో ఎంపీపీ గెజ్జ సాయిలుతోపాటు పలు గ్రామాల్లో ఎంపీటీసీలు తదితరులు వారి ఓటును సద్విని చేసుకున్నారు.

# ప్రశాంతంగా పోలింగ్




- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు
- సామాన్యుడిలా ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు

నవతెలంగాణ-మెదక్

ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగినట్లు కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం పోలింగ్ డే సందర్భంగా మెదక్ మున్సిపాలిటీలోని ఔరంగాబాద్ పోలింగ్ కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సతీసమేతంగా ఓటు హక్కును సామాన్యుడిలా క్యూలో నిలబడి వినియోగించుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓటు హక్కు మాత్రమే కాదని బాధ్యతగా ప్రతి ఓటరు వినియోగించుకోవాలని కోరారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ ప్రశాంతమైన వాతావరణంలో జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం, అత్యవసర పరిస్థితులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగినట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎం లను నర్సాపూర్ బివిఆర్ఐటి కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ కు తరలించి అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం లో భద్రపరచడం జరిగిందని తెలిపారు.

## నర్సాపూర్‌లో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్

- పోలింగ్ సరళిని పరిశీలించిన పార్టీల నాయకులు
- బ్రాహ్మణపల్లిలో ఓటు వేస్తూ సెల్ఫీ తీసిన యువకుడు.
- గట్టి బందోబస్తు మధ్యన జరిగిన పోలింగ్

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం ఏడు గంటలకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ పోలింగ్ ఏడు గంటల నుంచి తమ గుర్తింపు కార్డులను తీసుకొని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేయడానికి క్యూలో నిలుచున్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వికలాంగులు వృద్ధులు సైతం ఓటు వేయడానికి రాగా వారికి అధికారులు తగిన వసతులు కల్పించారు. ఈ మేరకు నర్సాపూర్‌లో మధ్యాహ్నం వరకు సుమారు 55% ఓట్లు పోలవ్వగా సాయంత్రం నాలుగంట 81.15. శాతం పోలైనట్లు అధికారులు తెలిపారు. ఇంకా ఆరు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుండగా మరి కాస్త పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్వచ్ఛందంగా రావడంతో 81.15 ఓట్ల శాతం పెరిగిందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో నర్సాపూర్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ సజావుగా సాగింది.

### ఎన్నికల సరళిని పరిశీలించిన రాజకీయ నాయకులు

నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని ఎమ్మెల్యే సునీత రెడ్డి, మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, సింగరాయపల్లి గోపిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ సరైన బట్టి బీఆర్ఎస్ పార్టీ కే ప్రజల మద్దతు ఉందని ఎలాగైనా తమ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తదితరులు పోలింగ్ కేంద్రానికి వచ్చి పోలింగ్ సరళి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉందని ఈ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి విజయం ఖాయమన్నారు.

### బ్రాహ్మణపల్లిలో ఓటు వేస్తూ సెల్ఫీ ఫోటో తీసిన యువకుడు

నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఓ యువకుడు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేస్తున్న క్రమంలో తన సెల్ ఫోన్‌తో సెల్ఫీ ఫోటో తీసుకున్నాడు. ఇది గమనించిన పోలింగ్ అధికారులు ఆ యువకుల్ని పట్టుకున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సజావుగా సాగింది ఒక బ్రాహ్మణపల్లి లో జరిగిన సంఘటన తప్ప ఇంకా మరి ఏమి జరగలేదని అధికారులు తెలిపారు.

## పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్




నవతెలంగాణ-మెదక్

పార్లమెంటు నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగానికి ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. సోమవారం మెదక్ ఐడిఓసి నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఉదయం 7 గంటలకు ముందే ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్దకు తరలివచ్చి క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. పోలింగ్ సజావుగా సాగేందుకు అవసరమైన సలహాలు సూచనలు అందించడం జరిగిందని, ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేయడం జరిగిందన్నారు.

## మండలంలో 81 శాతంతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నడిచిన లోక్ సభ ఎన్నికల మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలు సందర్శించారు. నార్సింగి ఎంపీపీ చిందం సబితా రవీందర్ తన స్వగ్రామమైన వల్లూరులో ఓటు హక్కును వినియోగించుకోగా జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి వల్లభాపూర్‌లో, ఎంపీటీసీ ఆకుల సుజాత మల్లేష్ గౌడ్, మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ రాజేందర్ రెడ్డి, జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ చాంద్ ఖురేషి, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉబ్బరిగల్ల రవీందర్‌లు నార్సింగి లో ఓటు వేశారు. మండలంలో మొత్తం 13010 ఓట్లు ఉండగా, మండల వ్యాప్తంగా 18 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన పార్లిమెంట్ ఎన్నికలలో మండల వ్యాప్తంగా 81 శాతం పోలింగ్ జరిగినట్లు మండల ఎన్నికల అధికారి, తహశీల్దార్ షేక్ కరీం తెలిపారు. వల్లూరులో బూత్ నెం 219 లో తొలుత ఈవీఎం మోరాయించగా, ఎన్నికల సిబ్బంది సమస్యను పరిష్కరించారు. దానివల్ల 40 నిమిషాలు పోలింగ్ కు అంతరాయం కలిగింది. మొత్తం మీద మండలంలో ఓటింగ్ మెరుగ్గా, ప్రశాంతంగా జరిగిందని షేక్ కరీం హర్షం వ్యక్తం చేశారు.

## ఉమ్మడి మండలాల వ్యాప్తంగా 75% ఓటింగ్



నవతెలంగాణ-వెల్దుర్తి

పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లోని అన్ని గ్రామపంచాయతీలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి అల్లర్లు లేకుండా కొనసాగాయి. ఎండ తీవ్రత జనాల రద్దీ అయినా ఓపికతో ప్రజాస్వామ్యబద్ధంగా తమ తమ ఓటు హక్కును వినియోగించుకొని 75% ఓటింగ్ జరిగింది. పోలింగ్ సరళిని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బీజేపీ నర్సాపూర్ ఇన్చార్జి మురళి యాదవ్ జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి తూప్రాన్ డిఎస్పి పరిశీలించారు, మండల స్థాయి అధికారులతో మాట్లాడారు. కొంత మేర మేఘాలు కమ్ముకొని ఉండడంతో ఓటర్ల కొంతమేర ఊపిరి పీల్చుకున్నారు. నడవలేని వృద్ధులు వీలు చేర్లపై తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ స్టేషన్ నుంచి 200 మీటర్ల దూరంలో జనాలు ఉన్నారు. ఎలాంటి అలజడులు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ ముగిశాయి.

## ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్

- ఉదయం వేళ మోరాల్సిన ఈవీఎంలు
- పోలీసుల తీరుపై ఓటర్ల అసహనం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు దూల్మిట్ట మండలాల్లో లోకసభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తమ ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకున్నారు మద్దూరు మండలంలోని లద్నూరు, వల్లంపట్ల, దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామాలలో ఉదయం ఈవీఎంలు మొరాయించడంతో ఓటింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. మద్దూరు మండలంలో 10 పోలింగ్ కేంద్రాలలో 22 పోలింగ్ బూతులు దూల్మిట్ట మండలంలో 8 పోలింగ్ కేంద్రాలలో 14 బూతులలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు కొండాపూర్‌లో ఓటేసేందుకు ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు రావడంతో పోలింగ్ కేంద్రానికి వెలుపలని ఓటర్లు గంటల కొద్ది పడి కాపులు కాయాల్సి వచ్చింది. కొన్ని పోలింగ్ కేంద్రాలలో పోలీసులు అతి ఉత్సాహాన్ని ప్రదర్శించి ఓటర్లతోపాటు జర్నలిస్టులతో దురుసుగా ప్రవర్తించడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నర్సాయపల్లి గ్రామంలో ఎంపీపీ దంపతులు బద్దిపడగ కృష్ణారెడ్డి, లలిత, జాలపల్లి గ్రామంలో జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మర్మములలో వైస్ ఎంపీపీ దంపతులు మలిపెద్ది సుమ మల్లేశం, గాగిల్లాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, జాల పల్లి లో యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, వంగపల్లిలో ఎంపీటీసీ కూరెల్ల రాజు గౌడ్, సలాక్ పూర్ లో ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, మర్మములలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, తదితరులు ఓటు హక్కు వినియోగిస్తున్నారు.

## ఎన్నికల సరళిని పరిశీలించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్ పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ వెంకట్రాంరెడ్డి ఎన్నికల్లో పోటీ చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పలు గ్రామాల్లో పర్యటించారు. సోమవారం మండల పరిధిలోని లింగసాన్ పల్లి తండాలో ఎన్నికల సరళిని ఆయన బీఆర్ఎస్ పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి మండలంలోని అన్ని గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎన్నికల సరళిని ఆయన పరిశీలించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ రాధాకృష్ణ యాదవ్, మండల పార్టీ నాయకుడు బోయిని రాజు, బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు మంద శ్రీహరి, లక్ష్మీనారాయణ, యామిరెడ్డి, భాగ్యలక్ష్మి శ్రీనివాస్, లింగం, పద్మ వెంకట్, రేణుక రమేష్, రంజా, రమేష్, నాయకులు రాజు నాయక్, శీను నాయక్, పూల్ సింగ్, సిద్ధిరాం రెడ్డి, సిద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఎమ్మెల్యే రోహిత్ సతీమణి పర్యటన



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సతీమణి శివాని పలు గ్రామాలలో పర్యటించి ఎన్నికల సరళిని పరిశీలించారు. సోమవారం మండల పరిధిలోని బ్యాతోల్, తిమ్మాయిపల్లి, ఔరంగాబాద్ తండా, బూరుగుపల్లి, గాజిరెడ్డిపల్లి గ్రామాలలో ఆమె ఎన్నికల సరళిని కాంగ్రెస్ పార్టీ నాయకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల రాజేష్, పరశు రామ్ గౌడ్, నాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల శ్రీనివాస్, రిజ్విన్, మంజుల సిద్దగిరి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రాములు, సాయిబాబా, బాలరాజ్, దేవుజా, గోపాల్ నాయక్, సాప చిన్న సాయిలు, బాల పోచయ్య, మరికిలి వెంకట్,లెంక రాజు, మహేష్, సురేష్, గోపాల్, ఏసు, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేటలో ప్రశాంతంగా పోలింగ్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పెద్దశంకరపేట మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ప్రైవేటు బస్సులు వాహనాలలో వలస ఓటర్లను తీసుకురావడంతో పాటు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్ద శంకరంపేటతో పాటు ఆయా గ్రామాల్లో ఉదయం నుంచి పోలింగ్ బూతుల వద్ద జనాలు వారు తీరారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పెద్ద శంకరంపేటతో పాటు పలు గ్రామాలలో పర్యటించి పోలింగ్ సరలిని పరిశీలించారు. ఆయా పార్టీల నాయకులను ఓటింగ్ తీరును అడిగి తెలుసుకున్నారు. అన్ని పోలింగ్ బూత్ కేంద్రాలలో వికలాంగులకు వృద్ధులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పెద్దశంకరంపేటతో పాటు అన్ని గ్రామాలలో వృద్ధులు యువకులు మహిళలు ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ప్రశాంతంగా పోలింగ్

- ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లాలో లోకసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరిగింది. జిల్లాలోని హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గం లో 1152 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం నమూనా పోలింగ్ అనంతరం, వివిధ పార్టీల ఏజెంట్ల ముందు పోలింగ్ ను అధికారులు ప్రారంభించారు. ఉదయం 11 గంటల వరకు ఓటర్లు ఎక్కువగా బారులు తీరగా, మధ్యాహ్నం మూడు గంటల వరకు పోలింగ్ ఎండ తీవ్రత మూలంగా మందకొడిగా సాగింది. జిల్లాలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధలు కొండపాక మండల పరిధిలోని దుద్దెడ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పోలింగ్ సరళని పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో వెబ్ కాస్టింగ్ ను పరిశీలించి, పోలింగ్ శాతాన్ని అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు.

### పోలింగ్ శాతం...

జిల్లాలో హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ అసెంబ్లీ స్థానాలలో లోకసభ ఎన్నికల కోసం పోలింగ్ జరిగింది. ఉదయం 9 గంటల వరకు హుస్నాబాద్ నియోజకవర్గంలో 11.48 శాతం, సిద్దిపేటలో 11.10, దుబ్బాకలో 13.06, గజ్వేల్ లో 11.12 శాతం ఓట్లు పడ్డాయి. ఉదయం 11 గంటలకు హుస్నాబాద్ నియోజకవర్గంలో 30.35 శాతం, సిద్దిపేటలో 26.53, దుబ్బాకలో 30.45, గజ్వేల్ లో 29.65 శాతం ఓట్లు పడ్డాయి. మధ్యాహ్నం ఒంటిగంట వరకు హుస్నాబాద్ నియోజకవర్గంలో 48.83 శాతం, సిద్దిపేటలో 44.36, దుబ్బాకలో 50.38, గజ్వేల్ లో 49.57 శాతం ఓట్లు పడ్డాయి. మధ్యాహ్నం మూడు గంటల వరకు హుస్నాబాద్ నియోజకవర్గంలో 63.98 శాతం, సిద్దిపేటలో 58.63, దుబ్బాకలో 67.17, గజ్వేల్ లో 65.13 శాతం ఓట్లు పడ్డాయి. సాయంత్రం ఐదు గంటల వరకు హుస్నాబాద్ నియోజకవర్గంలో 73.63 శాతం, సిద్దిపేటలో 69.25, దుబ్బాకలో 78.69, గజ్వేల్ లో 76.41 శాతం ఓట్లు పడ్డాయి. సిద్దిపేట పట్టణంలోని 106వ పోలింగ్ కేంద్రంలో ఉదయం 9:30 గంటల నుండి పదిన్నర గంటల వరకు ఈవీఎం మోరాయించడంతో కొంతసేపు ఓటింగ్ ఆగిపోయింది. అధికారులు సరి చేయడంతో మళ్ళీ ఓటింగ్ ప్రారంభమైంది. పట్టణంలోని 75 వ పోలింగ్ కేంద్రంలో ట్రాంజెండర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పశాంతంగా పోలింగ్

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి**

**నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్**



జిల్లాలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా, సౌకర్యవంతంగా ఓటు వేసేందుకు జిల్లాలోని హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని 1152 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉదయం 7 గంటలకు అన్ని కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా పండగ వాతావరణంలో ప్రారంభమైందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజల సౌకర్యార్థం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, ఓటరు సహాయక కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. త్రాగునీరు, టాయిలెట్స్ తదితర వసతులు కల్పించామన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసి హక్కును వినియోగించుకున్నారన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన హరీశ్ రావు

**నవతెలంగాణ-నంగునూరు**



నంగునూరు మండలం నర్మెట గ్రామ ఎంపీటీసీ శనిగరం బాబు తండ్రి శనిగరం పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం మృతుని కుటుంబాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పరామర్శించారు. శనిగరం బాబు ను మనో ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఎం.డి.అజీజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మెన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, మండలానికి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 5 గంటల వరకు 74.41 శాతం పోలింగ్

**పోలింగ్ ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్**



జిల్లాలో సోమవారం సాయంత్రం 5 గంటల వరకు 74.41 శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి పోలింగ్ శాతాన్ని సేకరిస్తున్న ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి సూచనలు ఇచ్చారు. మధ్యాహ్నం 5 గంటల వరకు హుస్నాబాద్ నియోజకవర్గలో 73.63% ఓటింగ్ శాతం నమోదు కాగా, సిద్దిపేట నియోజకవర్గలో 69.25%, దుబ్బాక నియోజకవర్గంలో 78.69%, గజ్వేల్ నియోజకవర్గ ంలో 76.41% శాతం పోలింగ్ నమోదు అయింది. జిల్లా మొత్తంలో 74.41% పోలింగ్ జరిగింది.

# ఎంపీగా వెంకట్రామరెడ్డి ఘన విజయం ఖాయం

- మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**నవతెలంగాణ-తొగుట**

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి. వెంకట్రామిరెడ్డి ఘన విజయం సాధిం చడం ఖాయమని దుబ్బాక ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలం లోని వెంక ట్రావుపేటలో ఆయన పర్యటించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. దుబ్బాక మొదటి నుంచి బీఆర్ఎస్ పార్టీకి పునాది రాయి అని ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీకే జనం జై కొడతారన్నారు. అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ హామీలు అమలు చేయడంలో బొక్క బోర్లా పడిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదని ప్రజలు గ్రహించారని తెలిపారు. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్షగా భావిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో దుబ్బాక ఎమ్మెల్యేగా ఘనవిజయం అందించిన దుబ్బాక ఓటర్లు ఈసారి ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వైపు నిలిచారని, ఏ గ్రామంలో చూసినా బీఆర్ఎస్ ప్రభం జనం కనిపిస్తుందన్నారు. ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డి లక్షకు పైగా మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన ప్రజా ప్రతినిధులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర నాయకులు బొంపల్లి మనోహరరావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాశీకి చేరిన సిద్దిపేట ఖ్యాతి

**నవ తెలంగాణ-సిద్దిపేట**



సిద్దిపేట ఖ్యాతి కాశీకి చేరుకుంది. ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీలోని అస్సి ఘాట్‌లో సిద్దిపేట హిమగిరి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ వారు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. వికాస్ - సునీతల కుమార్తె అవాని చేసిన భరతనాట్యం జడ్జిలను సైతం ఆకట్టుకున్నది. డ్యాన్స్ గురు సుజనా యాదవ్ మార్గదర్శకంలో చిన్నారులు చేసిన నృత్యం ఆకట్టుకున్నది. నృత్యకారులను నిర్వాహకులు సన్మానించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రఘునందన్ రావు

**నవతెలంగాణ-సిద్దిపేట**



సిద్దిపేటలో పోలింగ్ కేంద్రాలను బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు పరిశీలించారు. పట్టణంలోని వివిధ పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ

**నవ తెలంగాణ-మద్దూరు**



దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి లో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి తనయుడు రాకేష్ రెడ్డి, జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల్లోకి రావడంతో మాజీ సర్పంచ్ స్థానిక బీఆర్ఎస్ నాయకుడు బర్మ రాజు మల్లయ్య అభ్యంతరం తెలియజేశారు. అదేవిధంగా గులాబీ కండువాలతో పోలింగ్ కేంద్రాలకు బీఆర్ఎస్ నాయకులు ఎలా వస్తారని కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరు వర్గాల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది దీంతో పోలీసులు ఇరువర్గాలను సర్ది చెప్పడంతో గొడవ సద్దుమనిగింది.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఫారుక్ హుస్సేన్



**నవతెలంగాణ-సిద్దిపేట**

సిద్దిపేటలోని న్యూ జనరేషన్ కళాశాలలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**వివిప్యాడ్ మిషన్ మొరాయింపు**

**మండల వ్యాప్తంగా 77% పోలింగ్**

**నవతెలంగాణ-కొమురవెల్లి**



కొమురవెల్లి మండలంలోని 11 గ్రామాల్లో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 17 బూతులలో 15, 322 ఓట్లకు 11,516 కోట్లు పోలయ్యాయి. మండల వ్యాప్తంగా 77.11% పోలింగ్ నమోదు అయింది. ఉదయం నుండే ఓటర్లు ఉత్సాహంగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ 12 గౌరయపల్లిలో వివి ప్యాడ్ మిషన్ మొరాయించడంతో గంట పాటు పోలింగ్ ఆగింది. ఎన్నికల సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో ఎన్నికల అధికారి మరో వివిప్యాడ్ మిషన్ ఏర్పాటు చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్

**నవతెలంగాణ-చేర్యాల**



పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సోమవారం నిర్వ హించిన ఎన్నికలలో చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఆయన సతీమణి సుప్రజ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## తొగుట ఉదయం 6.30 గంటలకు బారులు తీరిన జనం

**ఉదయం 6.30 గంటలకు బారులు తీరిన జనం**

**నవతెలంగాణ-తొగుట**



మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో 26 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయి. పోలింగ్ సమయం 7 గంటలకు కాగా వెంకట్రావు పేట గ్రామంలో 6:30 గంటలకు రెండు స్టేషన్‌లలో ఓటర్లు బారులు తీరారు. పోలింగ్ ప్రారంభం కాగానే లింగాపూర్ పోలింగ్ స్టేషన్ 115 కొద్దీ సేపు మాక్ పోలింగ్‌కు, వర్ధరాజుపల్లి పోలింగ్ స్టేషన్ 114 ఈవిఎం మొరాయించడంతో టెక్నీషియన్ సరి చేశారు. మిగతా అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ఎలాంటి సమస్యలు లేకుండా పోలింగ్ సజావుగా సాగిందని తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే

**నవతెలంగాణ-దుబ్బాక**



దుబ్బాక మండల పరిధిలోని పోతారంలో సోమవారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ అనురాధ



**నవతెలంగాణ-గజ్వేల్ రూరల్**

పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపిఎస్ అన్నారు. సోమవారం గజ్వేల్ మున్సిపల్‌లోని ప్రజ్ఞాపూర్ పోలింగ్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా చూసుకోవాలని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డిని ఆదేశించారు. ఎవరైనా చెక్‌పోస్ట్, పోలింగ్ బార్డర్లు దాటి వచ్చి ప్రచారం చేసినట్టు అనిపిస్తే తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఇందుకు ఎన్నికల సంఘం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, పాల్గొన్నారు.

## అభ్యర్థుల విజయం కోస తాజా, మాజీల మకాం

- పట్టణ ప్రాంతానికి పరిమితమైన నాయకులు

**నవతెలంగాణ-నంగునూరు**

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుల విజయం కోసం మండలానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు సొంత గ్రామాల్లోనే ఉంటూ ఓటింగ్ పెంచేందుకు కృషి చేశారు. నంగునూరు మండలం నుంచి దాదాపు ఇరవై ఐదు శాతం మంది పట్టణ ప్రాంతాల్లో ఉంటూ పరిపాలనను కొనసాగిస్తున్నట్లుగా కనబడుతోంది. సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తి కావడంతో కొంత మంది పట్టణ ప్రాంతానికి తరలి వెళ్లారు.ఈ సారి ఎన్నికల ప్రచారంలోనూ, ఓటర్లకు నజరానా అందించడంలో ఎంపీటీసీలకు ఎక్కువ మొత్తంలో బాధ్యతలను అప్పగించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆయా పార్టీల విజయం కోసం ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ కు చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో కొంత మందికే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ మరి కొంత మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పట్టణ ప్రాంతంలో ఉన్న లోకసభ ఎన్నికల కోసం మండలానికి చేరుకున్నారు.కాంగ్రెస్ పార్టిలో చేరిన వారు మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ విజయం కోసం ప్రచారం నిర్వహించారు.మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం అగ్రనాయకులను రప్పించారు.నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పదిహేను రోజుల పాటు గ్రామాల్లో పర్యటించి ఏం చేయాలి చేద్దామంటూ ప్రణాళికలు తయారు చేశారు. తదనుగుణంగా ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు సిద్ధమయ్యారు..పట్టణాలకు పరిమితమైన నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో అభ్యర్థులకు ఓట్లు పడేనా అంటూ చర్చింకుంటున్నారు.

## తుక్కాపూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న శ్రీనివాస్ రెడ్డి.

7

**నవతెలంగాణ-తొగుట**



దేశంలో అతి పెద్ద భారత రాజ్యాంగంలో ఓటు హక్కు కలిగి ఉన్న దేశంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని దుబ్బాక నియో జక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా తన సొంత గ్రామమైన తుక్కాపూర్ 126 పోలింగ్ బూతులో ఓటు హక్కు వినియోగించు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలల్లో అతిపెద్ద రాజ్యాగం కలిగిన దేశంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు అని గుర్తు చేశారు. నీతి నిజయితీగల నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉశ్లేంగల సాయి కుమార్ ముదిరాజ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య, చిక్కుడు భాస్కర్, స్వామి, చిక్కుడు స్వామి, బి.నాగరాజ్ తదితరులు పాల్గొ న్నారు.

# వలస ఓటర్ల ఇబ్బందులు


- రవాణా ఖర్చులు లేక అవస్థలు
- పోలింగ్ శాతం తక్కువగా నమోదుకు ఓ కారణం

**నవతెలంగాణ-నంగునూరు**

మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేయడానికి వచ్చిన వలస ఓటర్ల ఇబ్బందులు అంతా ఇంతా కాదు. నంగునూరు మండలంలోని 37 పోలింగ్ కేంద్రాల్లో దాదాపు ప్రతి బూతులో వందవరకు వలస ఓటర్లు ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఏయే ప్రాంతాల్లో ఎంతమంది ఓటర్లు ఉన్నారో లెక్కలు తీశారు. దూరం ఎంతైనా రవాణా ఖర్చులు చెల్లించడానికి నేరుగా ముందుకు వచ్చే వారు లేక చాలా మంది ఓటింగ్‌కు దూరమైనట్లు కనబడుతోంది. కనీసం నంగునూరు మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేక అవస్థలు పడ్డామని ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం ఉంది. మధ్యాహ్నం పూట నడిచే రెండు బస్సు ట్రిప్పులు రద్దు చేశారని ప్రయాణికులు గగ్గోలు పెట్టారు. ప్రైవేట్ వాహనాలు నంగునూరు మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాల్లోకి వయస్సు పైబడిన వారిని తరలించే క్రమంలో నిలిచిపోయాయి. దీంతో వాహన సదుపాయం లేక ఓటింగ్‌కే దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఎండ తీవ్రంగా ఉండటం మరో కారణంగా తెలుస్తోంది. బీఆర్ఎస్ మినహా మిగతా పార్టీలు వలస ఓటర్ల వైపు పెద్దగా దృష్టి పెట్టలేదని చర్చించుకుంటున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ శాతం మందకొడిగా సాగింది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఓటింగ్ శాతం పెరిగినా ఈ మండలానికి చెందిన వారే ఎక్కువగా ఉన్నట్లు కనబడటం గమనార్హం. మెదక్ లోకసభ ఎన్నికల్లో 44 మంది అభ్యర్థులు ఉండటం వల్ల వయస్సుపై బడిన వారు గుర్తు విషయంలో మాత్రం చాలా ఇబ్బందులు పడినట్లు తెలుస్తోంది. మూడు ఈవీఎంలు ఉండటం వల్ల ఏ గుర్తుకు ఓటు వేశారనే విషయం లెక్కింపు సందర్భంగా బయట పడుతాయి.

## ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ

**నవ తెలంగాణ -రాయపోల్**



తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ లోక్ సభ ఎన్నికలు రాయపోల్ మండల పరిధిలోని గ్రామాలలో సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయి. రాయపోల్ మండల పరిధిలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా 32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 21,677 ఓటర్లు ఉన్నారు.వీరిలో మహిళ ఓటర్లు 11,033 మంది ఉన్నారు.పురుషులు 10,604 మంది ఉన్నారు. ఇందులో 9,769 మంది మహిళలు,9,657 మంది పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నార. మొత్తం రాయపోల్ మండల వ్యాప్తంగా 86.05 శాతం పోలింగ్ నమోదయింది. అలాగే రాయపోల్ మండల కేంద్రంలో 185 బూతులో ఈవీఎం మిషన్ మొరాయించడంతో గంటసేపు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభించారు. మిగతా 31 పోలింగ్ బూతులలో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి.

## తోటివారికి సహాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి

**సవ తెలంగాణ-రాయపోల్**



పుట్టినరోజు వేడుకలు అంటేనే అంగరంగ వైభవంగా విందులు వినోదాలతో ఎంతో ఆడంబరంగా జరుపుకునే నేటి రోజులలో తమ కుమారుడు పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పోతరాజు మాధవి-పర్శ రాములు దంపతులు. సోమవారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పోతరాజు మాధవి-పర్శ రాములు దంపతులు తమ చిన్న కుమారుడు వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా రాయపోల్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో తల్లిదండ్రులు మరణించిన ముగ్గురు పిల్లలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పోతరాజు పర్శ రాములు మాట్లాడుతూ లింగారెడ్డి పల్లి గ్రామంలో మచ్చ సుజాత స్వామి దంపతులు 10 సంవత్సరాల క్రితమే మృతి చెందారు. వారికి సంధ్య , దివ్య, బిక్షపతి ముగ్గురు పిల్లలు ఉండగా వారి ఆలనా పాలన నానమ్మ మచ్చ దుర్గమ్మ చూసుకునేది. రెండు నెలల క్రితం దుర్గమ్మ మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాధలుగా మారారు. వారి ఆలనా పాలన చూసేవారే కరువయ్యారు.తాము సంపాదించే సంపదనలో కొంత భాగం అనాధ పిల్లలకు, నిరుపేద కుటుంబాలకు, అభాగ్యులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ సేవ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు ఉషనగళ్ళ నర్సింలు, మన్నే గణేష్, అంగన్వాడి టీచర్ గీత, గ్రామస్తులు కొత్తపల్లి స్వామి, కనకయ్య, స్వామి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు

- పండగ వాతావరణంలో పోలింగ్
- జిల్లాలో 1152 పోలింగ్ స్టేషన్‌లు

**నవతెలంగాణ-కొండపాక**



పండగ వాతావరణంలో ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. సోమవారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఏర్పాటుచేసిన 91వ పార్లమెంట్ ఎన్నికల మోడల్ పోలింగ్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టర్ ఎన్నికల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పోలింగ్ విధానాన్ని అభినందించారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు మరుగుదొడ్లు వీల్‌చైర్‌తో పాటు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని ఓటర్లను కోరారు. దుద్దెడ పోలింగ్ కేంద్రంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఎన్నికల్లో మేము సైతం



**నవతెలంగాణ-గజ్వేల్ రూరల్**

ఈ పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు వేసేందుకు ఉత్సాహాన్ని చూపారు. సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఓటరు క్యూలైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఉదయం ఏడు గంటలకు ఓటును వినియోగించుకునేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మేము సైతం మా ఓటు హక్కును వేస్తామంటూ ఆంజనేయస్వామి మాలాధారణ చేసిన స్వాములు మొదటి ఓటు వేసేందుకు ప్రాధాన్యతనిచ్చారు. ఉదయం 6 గంటల వరకు పూజా కార్యక్రమాలు ముగించుకొని ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజ్ఞాపూర్ జెడ్‌పిహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఎలక్షన్స్ ప్రారంభం అయిన మొదటి రెండు నిమిషాల్లో 30 మంది ఆంజనేయ స్వాములు ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఉత్సాహాన్ని చూపడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వాములు నరసింహులు, లక్ష్మణ్, ఐలయ్య,రమేష్,కనకయ్య, మహేష్, స్వామి, సంపత్ యాదవ్, మురళి చింటూ, ప్రవీణ్, ప్రభు, యాదగిరి, అనిల్, వేణు, సాయి ఉన్నారు.

# మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**నవతెలంగాణ-నంగునూరు**



మెదక్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సోమవారం నంగునూరు మండలంలోని 37 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. నంగునూరు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజగోపాల్ పేట ఎస్ఐ. భాస్కర్ రెడ్డి, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న వివిధ పార్టీ నాయకులను దూరంగా ఉండాలని సూచించారు. నంగునూరు మండలం లోని దర్గపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి వాన చినుకులు, గాలి దుమారంతో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ఉదయం పూట మొదలయ్యే పోలింగ్ ఎట్లా అంటూ ఎన్నికల సిబ్బంది, గ్రామస్తులు ఆందోళనకు వ్యక్తం చేశారు. తాత్కాలికంగా వేరే చోట నుంచి కరెంట్ సరఫరా చేయడం వల్ల పోలింగ్ ప్రక్రియ మొదలైంది. అట్లాగే నిలిచిపోయిన కరెంట్ సరఫరా పునరుద్ధరణ చేశారు.ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ మందకొడిగా సాగింది, మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వేగం పుంజుకుంది. సాయంత్రం ఆరు లోపు ఓటింగ్ లైన్‌లో ఉన్న వారిని ఓటు వేయడానికి అవకాశం కల్పించారు. 80 శాతం లోపే నంగునూరు మండల పోలింగ్ నమోదు కానుండటంతో సిద్దిపేట నియోజకవర్గంలోని మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మెజార్టీపై ఎంత ఉంటుందని చర్చించుకుంటున్నారు. దాదాపు మూడు ప్రధాన పార్టీల ఓటింగ్ సమానంగా ఉండే అవకాశం ఉంటుందని చర్చించుకుంటున్నారు.

## పోలింగ్ వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**నవతెలంగాణ-మద్దూరు**



మద్దూరు మండలంలో ఎంపీ ఎన్నికల్లో జరిగిన ఎన్నికల ఓటింగ్ సరళి పై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశంలను వివరాలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఓటింగ్ శాతం ప్రశాంతంగా జరిగినట్లు వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 14 మే 2024 | www.navatelangana.com

## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగం

**నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్**

జహీరాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ తన కుటుంబ సభ్యులతో కలిసి నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూ నగర్, లోని 168 పోలింగ్ భుత్ లో తన కుటుంబ సభ్యులతో సహా వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## మునిపల్లిలో పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**నవతెలంగాణ-మునిపల్లి**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం నాడు మండల కేంద్రమైన మునిపల్లి పోలింగ్ కేంద్రాన్ని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ఓటింగ్ శాతం, పోలింగ్ ఎలా జరుగుతుందంటూ బీఆర్ఎస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రమేష్, నాయకులు ఆనంద్, నర్సింలు, భద్రప్ప, నవీన్ తదితరులు ఉన్నారు.



## ప్రజాస్వామ్యానికి ఓటు ఎంతో కీలకం



**నవ తెలంగాణ-న్యాల్‌కల్**

పార్లమెంట్ ఎన్నికలు మండలంలోని ఉదయం ప్రారంభమై సాయంత్రం వరకు ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. మండలంలో 62 పోలింగ్ కేంద్రాలు 48,163 మొత్తం ఓటర్లు ఉన్నట్లు తహశీల్దార్ చెప్పారు మండలంలో 72 .50 % పోలింగ్ శాతం జరిగినట్లు తహసిల్దార్ భూపాల్ తెలియజేశారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ భూపాల్ సిఐ నహిమెద్దీన్ ఎస్ఐ రాము నాయుడు ఓటర్లకు ఇబ్బంది కలగకుండా పోలీసులు కేంద్ర బలగాలతో పటిష్ట భద్రత ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. యువకులు మహిళలు వృద్ధులు అన్ని రాజకీయ పార్టీలు సైతం ఓటు హక్కు ను ఆసక్తిగా వినియోగించుకున్నారు .

## పోలింగ్ సరళి పరిశీలించిన తహశీల్దార్



**నవ తెలంగాణ-న్యా ల్ కల్**

మండలంలో పోలింగ్ పప్రశాంతంగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు తహశీల్దార్ భూపాల్ తెలియజేశారు మండలంలోని మిర్జాపూర్ (బి) , మామిడిగి , హుసెల్లి , వడ్డీ , డప్పుర్ , అయా పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ భూపాల్ సందర్శించారు. ఓటర్లకు సౌకర్యాలు ఉన్నాయా లేదా చూశారు ఓటర్లు ఓటు వేసేందుకు క్యూ కట్టారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన పైతర సాయికుమార్



**నవతెలంగాణ-మునిపల్లి**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం ఆయా గ్రామాల్లో పోలింగ్ సరళిని సోమవారం నాడు బీఆర్?ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ పరిశీలించారు. ఆయన వెంట మాజీ సర్పంచులు శంకర్, విఠల్, బీఆర్ఎస్ నాయకులు పరుశరాం గౌడ్, వేంకటేశం, తాటిపల్లి అంజన్న , మొగులయ్య , మల్లేశం, గార్లపల్లి శంకరయ్య , సుధాకర్, చిన్నచెల్మెడ మొగులయ్య , దత్తు గౌడ్, ఉమాకాంత్, రాజు తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా పోలింగ్



**నవతెలంగాణ - మునిపల్లి**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం నాడు జరిగిన ఎన్నికలు మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసాయి. తమ ఓటు వినియోగించుకునేందుకు మహిళలు పురుషులు బారులు తీరారు.మండలంలోని తాటిపల్లి గ్రామంలో 278 బూతుకు సంబంధించి ఈవీఎం మొరాయిండంతో 20 నిమిషాల పాటు పోలింగ్ ఆగింది. వెంటనే సెక్టోరల్ అధికారి స్పందించి కొత్త ఈవీఎంను ఏర్పాటుచేయడంతో పోలింగ్ యధావిధిగా కొనసాగింది.

## జిల్లాలో 77.80 శాతం పోలింగ్

**అత్యధికం దుబ్బాకలో, అత్యంత సిద్దిపేటలో ఓటింగ్**

**నవ తెలంగాణ-సిద్దిపేట**

లోకసభ ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా 77.80 శాతం పోలింగ్ నమోదయింది. అత్యధికంగా దుబ్బాకలో కాదా అత్యల్పంగా సిద్దిపేట నియోజకవర్గంలో ఓటింగ్ నమోదయింది. సాయంత్రం 6 గంటల వరకు హుస్నాబాద్ నియోజకవర్గ ఓటింగ్ 76.93 శాతం, సిద్దిపేట నియోజకవర్గ ఓటింగ్ 73.15 శాతం, దుబ్బాక నియోజకవర్గ ఓటింగ్ 81.72 శాతం, గజ్వేల్ నియోజకవర్గ ఓటింగ్ 79.70 శాతం ఓటింగ్ నమోదు అయింది.

## ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ ఎన్నికలు



**నవ తెలంగాణ-రాయపోల్**

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ లోక్ సభ ఎన్నికలు రాయపోల్ మండల పరిధిలోని గ్రామాలలో సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయి. రాయపోల్ మండల పరిధిలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా 32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 21,637 ఓటర్లు ఉన్నారు.వీరిలో మహిళ ఓటర్లు 11,033 మంది ఉన్నారు.పురుషులు 10,604 మంది ఉన్నారు. ఇందులో 9,125 మంది మహిళలు.9,262 మంది పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం రాయపోల్ మండల వ్యాప్తంగా 18,387 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 84.97 శాతం పోలింగ్ నమోదయింది. అలాగే రాయపోల్ మండల కేంద్రంలో 185 బూతులో ఈవీఎం మిషన్ మొరాయించడంతో గంటసేపు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభించారు. మిగతా 31 పోలింగ్ బూతులలో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి.

## అత్యధికం 75.2..అత్యల్పం 64.6..

**మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పర్వం**

**నవతెలంగాణ-బెజ్జంకి**



మండలంలో లోకసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం ప్రారంభంలో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు పోటేత్తిన ఎండ తీవ్రత దృష్ట్యా మందకొడిగా సాగింది. మండలంలో అత్యధికంగా నర్సింహుల పల్లి గ్రామంలో 84.7 శాతం ఓటింగ్ నమోదవ్వగా బెజ్జంకి(225) పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 64.6 శాతం ఓట్లు నమోదయ్యాయి.

**గుండారంలో మొరాయించిన ఈవీఎం**

గుండారం గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు ప్రారంభమైన కొద్ది సేపటికే ఈవీఎం మొరాయించింది. దీంతో సుమారు కొద్దిసేపు ఎన్నికలు నిలిచాయని అనంతరం సాంకేతిక నిపుణులు సమస్య పరిష్కరించడంతో ఎన్నికలు యథావిధిగా సజావుగా సాగాయని గ్రామస్తులు తెలిపారు. మొరాయించిన ఈవీఎం సమస్యపై ఎన్నికల అధికారులను వివరణ కోరగా అలాంటి సమస్య ఉత్పన్నమవ్వలేదని తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం

**గజ్వేల్ మున్సిపాలిటీలో ఓటు వేసిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి**
**ఉదయం నుండే బారులు తీరిన ఓటర్లు.**
**ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు, విఐపి లు**

**నవతెలంగాణ-గజ్వేల్**

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నంత అధికారులు, స్థానిక అధికారులు, ఎన్నికల అధికారులు పగడ్బందీ ఏర్పాటు చేశారు. వేసవి ఎండను దృష్టిలో పెట్టుకొని ఓటర్ ఉదయం ఏడు గంటలకే పోలింగ్ కే3

ంద్రాలకు చేరుకున్నారు. ఉదయం 8 గంటలకు పొడవైన బారులు పోలింగ్ కేంద్రాల వద్ద కనిపించాయి. గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ వర్గల్, ములుగు, తూప్రాన్ మనోరాబాద్, జగదేవపూర్, కొండపాక, కుకునూరుపల్లి, మర్కుక మండలాల్లో ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించారు. అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు తూప్రాన్ మున్సిపాలిటీలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల సిబ్బందికి మెనూ ప్రకారం భోజనాలు వడ్డించారు. అదేవిధంగా ఓట్లు వేసేందుకు వచ్చిన ఓటర్స్‌కు అందుబాటులో తాగేందుకు నీరు, ఫాస్ట్ అండ్ బాక్స్,, అక్కడక్కడ టెంట్లు డేరాలు వేశారు. చంటి పిల్లలతో వచ్చిన వారికి ప్రత్యేకంగా టెంట్లు వేసి కూర్చుంటే పెట్టారు. పోలీస్ కానిస్టేబుల్ పోలింగ్ కేంద్రాలకు ఫోనును అనుమతించలేదు.



బయట పోలి చిట్టీలు పంచుతున్న వ్యక్తుల వద్ద ఫోన్లను భద్రపరిచి పోలింగ్ కేంద్రాలకు పంపించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ శాతాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఎఫ్ బి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌తో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు పర్సంటేజీ ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 12 గంటల వరకు వరుసలు ఉన్నప్పటికీ తిరిగి 4 గంటల నుండి 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజల సందడి 4 గంటల నుండి 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల సందడి కనిపించింది. కొన్నిచోట్ల 6 లోపల వెళ్లిన ఓటర్స్‌కు అనుమతి పోలింగ్ సిబ్బంది ఇచ్చారు. అదేవిధంగా గజ్వేల్ పట్టణంలో భారత రాష్ట్ర సమితి పార్లమెంటు అభ్యర్థి వెంకటరామిరెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటింగ్ శాతాన్ని ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

**ఓటు వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు**

మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి స్వయాగ్రామం మున్సిపల్ పరిధిలోని క్యాసారం గ్రామంలో ఓటు హక్కును కుటుంబ సభ్యులతో వినియోగించుకోగా బూరుగుపల్లి గ్రామంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి కుటుంబ సభ్యులతో ఓటు హక్కును విన్నవించుకున్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి వర్గల్ మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్ వారి వారి వార్డులో ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకున్నారు. బిగ్బాస్ సీజన్ సెవెన్ విజేత పల్లె ప్రశాంత్ గజ్వేల్ మండలం కొలుగూరు గ్రామంలో ఓటు హక్కును కుటుంబ సభ్యులతో వినియోగించుకున్నారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిల్ సభ్యులు, గజ్వేల్ మండల జడ్పిటిసి పంగ మల్లేశం పిడిచెడు గ్రామంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అమ్మదిపూర్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎట్టకెలకు పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు..

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

నవ తెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి వారి సతీమణి అనుపమ రెడ్డి ఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కలిసి తమక ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్. నారాయణఖేడ్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి. చంద్రశేఖర్. విద్యాసాగర్. వీరిశెట్టి . తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన బిజెపి అభ్యర్థి

**నవ తెలంగాణ-న్యాల్‌కల్**

న్యా ల్ కల్ గ్రామంలో జరిగిన పోలింగ్ కేంద్రాలను బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ పరిశీలించారు ఓటింగ్ ఎలా జరుగుతుందని బిజెపి నాయకులతో కలిసి ఆరా తీశారు అలాగే అత్నూర్ జరిగిన పోలింగ్ కేంద్రంలో పరిశీలించి అనంతరం బిజెపి మండల నాయకుడు శివాజీ పాటిల్ ఇంటికి వెళ్లి కాసేపు మాట్లాడారు. అనంతరం రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ భగవంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట గుంజేటి ఎంపీటీసీ దేశెట్టి పాటిల్ బిజెపి కార్యకర్తలు ఉన్నారు .

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**నవతెలంగాణ - మునిపల్లి**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం నాడు జరిగిన పోలింగ్ మండలంలోని ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండలంలోని తాటిపల్లిలోని 278 బూత్‌కు సంబంధించి మధ్యాహ్నం ఈవీఎం మోరాయించడంతో 40 నిమిషాల పాటు పోలింగ్ నిలిచింది. దీంతో స్పందించి సెక్టోరల్ అధికారి దశరథ్ స్పందించి నిలిచిన ఈవీఎం స్థానంలో కొత్త ఈవీఎం ఏర్పాటు చేసి పోలింగ్ సజావుగా జరిగేలా చేశారు. అలాగే అంతారం గ్రామంలో ఒకే బూత్ ఉండడంతో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరడంతో ఓటింగ్ శాతం మందకొడిగా సాగింది.

## ఉమ్మడి మండలంలో 80 శాతం ఓటింగ్

**నవతెలంగాణ-పుల్కల్**

పుల్కల్ ఉమ్మడి మండలంలో సోమవారం నాడు జరిగిన పార్లమెంటు ఎన్నికలకు ప్రజలు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు పుల్కల్ ఉమ్మడి మండలంలో ఎక్కడ ఏ గ్రామంలో కూడా ఎలాంటి గొడవలు కానీ జరగలేవు పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు దీంతో ఉమ్మడి మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలకు కావలసిన కనీస మౌలిక వసతులు ఆయా గ్రామాల కార్యదర్శిలు దగ్గరుండి ఏ ఒక్కరూ ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.








































నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
మంగళవారం | 14-05-2024 | www.navatelangana.com


# (ఉమ్మడి మెదక్ జిల్లాలో లోక్‌సభ పోలింగ్ దృశ్యాలు)













